

# రాజకీయ చతురతకు పదునుపెట్టిన వైవీ

**ప్రతిపక్షాలను బలహీనపరిచే ఎత్తుగడ**

**వైసీపీలోకి పెరుగుతున్న వలసలు**

**41వ వార్డు టీడీపీ కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమా భర్త శ్రీధర్ చేరిక**

**కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించిన వైవీ సుబ్బారెడ్డి**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఉమ్మడి విశాఖ జిల్లాలో వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసేందుకు ఆ పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి ప్రత్యేక దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఓ పక్క పార్టీ క్యాడర్‌లో ఉత్సా హాన్నింపుతూ.. మరోపక్క ప్రతిపక్ష పార్టీలను మరింత బలహీనంగా చేసేం దు కు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. వైఎస్సార్‌సీపీలో మిగతా11లో

# చెట్నీలో పురుగులు - 51 మంది విద్యార్థులకు అస్వస్థత

**- తాణాం వసతి గృహంలో సంఘటన**



పరవాడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

వసతి గృహాల్లో తనిఖీలు లేకపోవడం, ఉన్న అధికారులు, సిబ్బందితోనే నడపడంతో అధికారుల పర్యవేక్షణ లేక వసతి గృహాల్లో సిబ్బంది పని ఒత్తిడితో ఇటీవల పలు వసతి గృహాల్లో విద్యార్థులు అస్వస్థతతకు గురవుతున్న సంఘటనలు వెలుగులోనికి వస్తున్నాయి. మరోమారు అధికారుల బాధ్యతా రాహిత్యం, ఆకస్మిక తనిఖీలు లేకపోవడంతో వసతిగృహంలో 51 మంది విద్యార్థులు అల్పాహారం తిని అస్వస్థతతకు గురైన సంఘటన బుధవారం తాణాం బిసి బాలుర వసతిగృహంలో చోటు చేసుకుంది. రోజులాగే విద్యార్థులు ఉదయం అల్పాహారంను తిని సమీపంలో ఉన్న పాఠశాలకు వెళ్లారు. పాఠశాల్లో ఉండగా మధ్యాహ్నం కొందరు విద్యార్థులు తమకు కడుపునొప్పిగా ఉందని అంటు వాంతులు చేసుకున్నారు. పాఠశాల్లో అస్వస్థతతకు గురైన విద్యార్థుల సంఖ్య పెరుగుతూ ఉండడంతో వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించగా పరవాడ పిహెచ్‌సి వైద్యాధికారి రంజిత్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది తాణం చేరుకుని అక్కడ అస్వస్థతతకు గురైన విద్యార్థులకు వైద్య చికిత్స ప్రారంభించారు. ఈ ఘటనకు కారణంగా వసతి గృహంలో ఉదయం అల్పాహారంగా ఇడ్లి, పల్లి చెట్నీ పెట్టారని చెట్నీ చేస్తున్న సమయంలో పురుగు పడిందని అంటున్నారు. వసతి గృహంలో 102 మంది విద్యార్థులకు 98 మంది ఉదయం అల్పాహారం తీసుకున్నట్లు వారిలో 51 మంది అస్వస్థతతకు గురి అయ్యారని వసతి గృహంను సందర్శించిన తహశీల్దార్ ప్రకాశరావు విలేకర్లకు తెలిపారు. అస్వస్థతతకు గురైన విద్యార్థుల్లో ముగ్గురుకు మాత్రమే కొద్దిగా ఎక్కువ ఇబ్బంది కలిగిందని మిగిలిన విద్యార్థులు అంతా క్షేమంగానే ఉన్నారని తెలిపారు. ముగ్గురు విద్యార్థులకు వసతి గృహంలోనే చికిత్స అందిస్తున్నారని తెలిపారు. వసతి గృహంకు సంక్షేమాధికారిగా లంకెలపాలెం వసతిగృహం సంక్షేమాధికారి శివ మిగతా11లో





# పారిశ్రామిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**-సుందర విశాఖను ప్రశాంత నగరంగా తీర్చిదిద్దుతాం**

**-పాలనా రాజధాని ఏర్పాటుకు అందరి సహకారం అవసరం**

**- పారిశ్రామికవేత్తల ఆత్మీయ కలయికలో టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి స్పష్టీకరణ**

అల్లిపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

సుందర విశాఖ నగరాన్ని పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఉమ్మడి విశాఖ జిల్లాల వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. కంకటాల మల్లిక్ నేతృత్వంలో విశాఖ పారిశ్రామికవేత్తల ఆత్మీయ కలయిక నగరంలోని ఓ హోటల్‌లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్బారెడ్డి మాట్లాడుతూ విశాఖకు పరిపాలన రాజధాని వస్తున్న సందర్భంలో నగరానికి మరిన్ని హంగులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ఇందులో భాగంగా విశాఖ బీచ్‌ను బొంబాయి తరహాలో అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. భోగాపురం, ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కావలసిన ఎన్.ఓ.సి వచ్చిందని దసరాకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని సుబ్బారెడ్డి తెలియజేశారు. విశాఖ పరిపాలన రాజధాని రూపుదిద్దుకుంటున్న తరుణంలో వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్టు పనులు పూర్తి చేయాలని కనీసం మొదటి దశ పనులు వచ్చే రెండేళ్లలో పూర్తి చేయాలని సదరు నిర్మాణ సంస్థను కోరినట్టు ఆయన తెలియజేశారు. నగరాన్ని మరింత ప్రశాంతంగా ఉంచడంతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన చెప్పారు. విశాఖను పరిపాలన రాజధాని చేయడంపై ఇక్కడి ప్రజల్లో కొన్ని అపోహలు వున్నాయని వాటిని తొలగించుకోవాలని సబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ విశాఖపట్నం భవిష్యత్ అవసరాలు, అభివృద్ధి కోసం పారిశ్రామికవేత్త నుంచి సూచనలు సలహాలు తీసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని ఏర్పాటుకు ఏ నగరం సరైనది అన్న ప్రశ్న తలెత్తినపుడు అందరూ విశాఖ వైపు చూశారని అన్నారు దేశంలోని టాప్ టెన్ నగరాల్లో విశాఖ ఒకటి అని, అటువంటి విశాఖ నగరాన్ని పరిపాలనా రాజధానిగా చేయడానికి ఇక్కడి పెద్దలు అంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఆసక్తి ఉన్న వారి దగ్గర్నుంచి ప్రతిపాదనలు కోరుతున్నామని మంత్రి అమర్‌నాథ్ తెలియజేశారు. ఇదిలాఉండగా విశాఖపట్నం నుంచి తిరుపతికి ఒకే ఒక విమానం ఉందని, ఈ విమానంలో తిరుపతి వచ్చినవారికి సుపథం లేదా బ్రేక్ దర్శనం లభించేటట్టు చర్యలు తీసుకోవాలని టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డిని మంత్రి అమర్‌నాథ్ కోరారు. మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు 12 ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. విశాఖ బీచ్ నుంచి భోగాపురం వరకు ఆరు లైన్ల రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అలాగే మెట్రో రైలుకు అవసరమైన డి.పి.ఆర్ సిద్ధమైందని తెలియజేశారు. విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీయడానికి కొంతమంది చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు నమ్మొద్దు అని ఆయన అన్నారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీయడానికి కొంతమంది చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు నమ్మొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ చాంబర ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా రూపుదిద్దుకోవడం మంచిదే అని ఇదే మిగతా11లో

# పెట్టుబడుల ఆకర్షణలో దేశంలో ఏపీ టాప్

**రాష్ట్రంలో 7 నెలల్లో రూ.240 వేల కోట్లు పెట్టుబడులు -ఎంపి విజయసాయిరెడ్డి**



ప్రభాతవార్త, విశాఖపట్నం

పెట్టుబడులు సాధించడంలో ఆంధ్రప్రదేశ్, దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మ్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్‌ట్రేడ్ రూపొందించిన నివేదికలో ఈ విషయం వెల్లడయ్యిందన్నారు. ఈ మేరు ట్విట్టర్ వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు. దేశంలో అతి తక్కువ సమయంలో ఏ రాష్ట్రం రూపొందించనన్ని పెట్టుబడులు ఏపీ సాధించిందని, కేవలం 7 నెలల్లో రూ.240 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించి దేశంలో పెట్టుబడులను అత్యంత అనువైన రాష్ట్రంగా గుర్తింపు పొందిందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూపొందించిన పారిశ్రామిక విధానాలకు చేపట్టిన సంస్కరణలకు ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులు ఫిదా అవుతున్నారని అన్నారు.

**మార్చినాటికి తరగతి గదుల డిజిటలైజేషన్...**

తరగతి గదుల డిజిటలైజేషన్‌లో భాగంగా స్మార్ట్ టీవీలను, ఇంటరాక్టివ్ టీబీలను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సమకూర్చనుందని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద 72,481 స్మార్ట్ టీవీ యూనిట్లు అవసరం కాగా ఇందుకు రూ.512 కోట్లకు పైగా వ్యయం కానుందని అన్నారు. నాడు-నేడు తొలిదశ పనులు పూర్తయిన స్కూళ్లలో వచ్చే ఏడాది మార్చి నాటికి తరగతి గదుల డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. స్మార్ట్ టీవీలు, ఇంటరాక్టివ్ మిగతా11లో

# విశాఖలో సిజిహెచ్ఎస్ కార్యాలయాన్ని ఏర్పాటుకు వినతి

**కేంద్రమంత్రిని కోరిన ఎంపి జీవీఎల్**



ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖలో సిజిహెచ్ఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బీజేపీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు కేంద్ర మంత్రి డాక్టర్ మున్సుఖ్ మాండవ్యను కోరారు. ఈమేరకు ఆయన బుధవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. అంతేగాకుండా విశాఖపట్నంలో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం కార్యాలయ ఏర్పాటుతోపాటు రెండు సిజిహెచ్ఎస్ ఆసుపత్రుల మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన మీడియాకు చెప్పారు. 8ఏళ్ళ కిందట ఆంధ్రప్రదేశ్ విభజన జరిగినప్పటికీ ప్రస్తుతం హైదరాబాద్‌లో నియమితులైన సీజీహెచ్ఎస్ అదనపు డైరెక్టర్ మాత్రమే తెలంగాణాతో పాటు ఏపీలో సీజీహెచ్ఎస్ కార్యకలాపాలను కూడా పర్యవేక్షిస్తున్నారని ఎంపి జీవీఎల్ కేంద్ర మంత్రికి వివరించారు. విశాఖపట్నంలో అత్యధిక కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం లబ్ధిదారులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. అన్ని మిగతా11లో

# బ్యాంక్ రుణం ఎగవేత

**- అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీతకు ఐదేళ్ల జైలుశిక్ష**

**- తెలంగాణ హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన గీతం...!**

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత అరెస్టయ్యారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ) కేసులో సీబిఐ అధికారులు ఆమెను హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఓ సంస్థ పేరుతో రూ. 50 కోట్ల మేర రుణం తీసుకుని తిరిగి చెల్లించలేదనే ఆరోపణలతో పీఎన్బీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గీతను సీబిఐ అధికారులు అరెస్ట్ చేసినట్టు తెలుస్తోంది. అరెస్ట్ చేసిన తర్వాత వైద్య పరీక్షల కోసం ఆమెను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత కొత్తపల్లి గీతను సీబీఐ కోర్టులో హాజరుపరిచారు. గీతతో పాటు ఆమె భర్త పి.రామకోటేశ్వరరావుకు న్యాయస్థానం ఐదేళ్ల జైలుశిక్ష, రూ. లక్ష చొప్పున జరిమానా విధించింది. వీరితో పాటు బ్యాంక్ అధికారులు బీకే జయప్రకాశన్, కేకే అరవిందాక్షన్కు ఐదేళ్ల జైలుశిక్ష వేసింది. విశ్వేశ్వర ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్కు రూ. 2 లక్షల జరినామా విధించింది. అనంతరం కొత్తపల్లి గీతను చంచల్గూడ జైలుకు తరలించారు. మరోవైపు తెలంగాణ హైకోర్టులో ఆమె తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. 2014లో వైకాపా తరపున అరకు ఎంపీగా గెలుపొందిన కొత్తపల్లి గీత.. తర్వాత ఆ పార్టీని వీడారు. 2018లో జనజాగృతి పేరిట రాజకీయ పార్టీని నెలకొల్పారు. అనంతరం ఆమె భాజపాలో చేరి తన పార్టీని కూడా అందులో విలీనం చేశారు.

**అసలేం జరిగిందంటే..**

పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రుణం తీసుకుని ఎగవేసిన విషయమై బ్యాంక్ అధికారుల ఫిర్యాదు మేరకు అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీతపై మిగతా11లో

# ఆపద్బాంధవుడు ఆంధ్ర రథసారథి నేనున్నానంటూ భరోసా

**గడప గడపలో బూడికి అఖండ స్వాగతం**



మాడుగుల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఆపద్బాంధవుడని, నేనున్నానంటూ అన్ని వేళలా భరోసా ఇస్తున్న నాయకుడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కొనియాడారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె.కోటపాడు మండలంలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్విరామంగా పాల్గొంటున్న బూడి ముత్యాలనాయుడుకు కె.కోటపాడు మండలంలో అడుగడుగునా గడప గడపకులో అఖండ స్వాగతం లభిస్తుంది. ఈ సందర్భంగా బుధవారం అలమండ గ్రామంలో రెండో రోజు కూడా గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ఒక వరప్రసాదమని గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా ఇచ్చిన హామీలను 97శాతం పైగా అమలు చేయడంతో పాటు నేనున్నానంటూ ప్రజలకు భరోసా ఇస్తూ అన్నగా ఆదుకుంటున్నారని చెప్పారు. అలాంటి వ్యక్తి పరిపాలనలో ఉన్న మనమంతా ఆయనకు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ వారు ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను సందర్శించి ఆహార పదార్థాలు రుచి చూశారు. అనంతరం చిన్నారులతో ముచ్చటిస్తూ అంగన్వాడీలో చెబుతున్న విశేషాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులు బాలంతలు సంపూర్ణ ఆరోగ్యం కోసం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం గురించి ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందని చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్లు నీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి మిగతా11లో

# పారిశ్రామికవేత్తల ఆత్మీయ కలయికలో పాల్గొన్న వైసీపీ ప్రముఖులు

అల్లిపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



కంకటాల మల్లిక్ నేతృత్వంలో విశాఖ పారిశ్రామికవేత్తల ఆత్మీయ కలయిక నగరంలోని ఓ హోటల్లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లాలకు కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొని పారిశ్రామిక వేత్తలకు విశాఖ నగరాన్ని పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ఉమ్మడి విశాఖ జిల్లాల వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి తెలిపారు. విశాఖ పరిపాలన రాజధాని వస్తున్న సందర్భంలో నగరానికి మరిన్ని హంగులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ఈకార్యక్రమంలో విచ్చేసిన విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ, పరిశ్రమల, ఐటీ, మౌలిక వసతులు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో వైస్సీర్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలకు సత్వర చర్యలు చేపట్టండి



పాడేరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

**తాగునీటి పనులకు నిధులు మంజూరు**

**మ్యూటేషన్లు జాప్యం చేస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

తాగునీటి పనులకు నిధులు మంజూరు చేస్తామని పనులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. మండలంలోని డి.గొందూరు, డోకులూరు, బరిసింగి, దేగల వీధి గ్రామాల్లో బుధవారం పర్యటించారు. తాగునీటి పథకాలను రహదారులను పరిశీలించారు. డి.గొందూరు గ్రామంలో బోరు వేసి మోటారు బిగించలేదని మోటారు మంజూరు చేయాలని సర్పంచ్ సీదరి రాంబాబు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా వెంటనే పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేగల వీధి నుంచి బరిసింగి వెళుతున్న మార్గమధ్యలో రోడ్డు బురదగా ఉండటం వలన కి.మీ మేరకు కాలినడకన వెళ్లి బరిసింగిలో అసంపూర్తిగా ఉన్న తాగునీటి పథకాన్ని పరిశీలించి అడ్వాన్స్‌గా రూ.3 లక్షలు ఇస్తామని పనులు పూర్తి మిగతా11లో

